# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 15-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:70 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### గాయపడిన పాప్ గాయని జెన్నిఫర్ లోపెజ్

ప్రఖ్యాత పాప్ గాయని, హాలీవుడ్ నటి జెన్నిఫర్ లోపెజ్ (జెలో) ప్రతిష్ఠాత్మక అమెరికన్ మ్యూజిక్ అవార్డ్స్ (ఏఎంఏ) కార్యక్రమానికి రిహార్సల్స్ చేస్తున్న సమయంలో గాయపడ్డారు. ఈ వార్త అభిమానులను కొంత ఆందోళనకు గురిచేసినప్పటికీ, తాను పూర్తిగా కోలుకున్నానని, మే 26న జరిగే కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరించడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె స్పష్టం చేశారు.

### కష్టం తెలిసిన వ్యక్తి కైకాల..

తెలుగు తెరపై నవరసాలను ప్రవహింపజేసిన నటుడిగా కైకాల సత్యనారాయణ కనిపిస్తారు. దశాబ్దాల పాటు ఆయన ప్రస్థానం కొనసాగింది. అలాంటి సత్యనారాయణ ఆ మధ్య చనిపోయారు. ఆయన మేనల్లుడు రాంబాబు.. 'కౌతరం' గ్రామంలో నివసిస్తున్నారు. తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు.

## ప్రధాని మోదీ అధ్యక్షతన ఈ నెల 24

# ఎన్డీఏ కీలక భేటీ...



**- ఆపరేషన్ సిందూర్, తదనంతర పరిణామాలపై చర్చించే అవకాశం**

- ఈ నెల 25న ప్రధాని మోదీ కీలక సమావేశం .. ఢిల్లీకి చంద్రబాబు, పవన్
- ఆపరేషన్ వివరాలను నేతలకు వెల్లడించనున్న ప్రధాని మోదీ
- ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సైతం ఈ సమావేశానికి హాజరుకానున్నారు.
- ప్రతిపక్ష నేతలు సైతం ప్రధాని తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసించారు.
- ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్, అనంతర పరిణామాలపై ఎన్డీఏ నేతలకు అవగాహన

**న్యూఢిల్లీ,మే14,(నిజం చెపుతాం) ఆపరేషన్ సిందూర్‌తో దాయాదికి చుక్కలు చూపించిన తర్వాత ఎన్డీఏ కీలక భేటీ కానుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ నెల 25న సమావేశం జరగనుంది. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు సైతం ఈ సమావేశానికి హాజరుకానున్నారు.**

ఈ సమావేశంలో ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి గల ముఖ్య ఉద్దేశాన్ని ఎన్డీఏ నేతలకు వివరించనున్నట్లు సమాచారం. ఆపరేషన్‌లో ఉగ్రవాద శిబిరాలపై చేసిన దాడుల గురించి వివరించే అవకాశం ఉంది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు దేశ వ్యాప్తంగా రాజకీయ పార్టీలు, ప్రజల నుంచి ప్రశంసలు లభించాయి. ప్రతిపక్ష నేతలు సైతం ప్రధాని తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసించారు. అయితే భారత ప్రభుత్వం కాల్పుల విరమణకు అంగీకరించడంతో ఎన్డీఏ ప్రభుత్వంపై విపక్షాల నుంచి విమర్శలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్, అనంతర పరిణామాలపై ఎన్డీఏ నేతలకు అవగాహన కల్పించడం ద్వారా విమర్శలను తిప్పికొట్టేలా చేయాలని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఎన్డీఏ కీలక భేటీ జరగనుంది. ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని మరోసారి స్పష్టం చేయనున్నారు. ఈ కీలక భేటీకి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకానున్నట్లు సమాచారం.



2

## సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా

# జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్..

- నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్...
- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,మే14,(నిజం చెపుతాం) భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు.

## కాంగ్రెస్ పాలనలో సాగునీటి రంగం

# నిర్లక్ష్యానికి గురైంది



- బీఆర్ఎస్ ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లకు నియామక పత్రాలిచ్చి తమ ఘనతగా సీఎం చెబుతున్నారని విమర్శ
- కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం, ఆయకట్టుపై సీఎం పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని విమర్శ
- బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు

2

హైదరాబాద్,మే14,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లకు ప్రస్తుత ప్రభుత్వం నియామక పత్రాలు అందిస్తూ, ఆ ఘనతను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగాలు పొందుతున్న యువతలో ఉత్సాహం నింపాల్సింది పోయి, హెచ్చరికలు జారీ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయం, దాని ద్వారా అందిన సాగునీటి లభ్యతపై సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారని దుయ్యబట్టారు. "ఒకసారి లక్షా 50 వేల కోట్లు, మరోసారి లక్ష కోట్లు ఖర్చు అంటారు. ఒకసారి ఒక్క గుంటకు నీళ్లు ఇవ్వలేదంటారు, ఇంకోసారి 50 వేల ఎకరాలకే నీళ్లిచ్చామంటారు. అసెంబ్లీ సాక్షిగా మీరే విడుదల చేసిన శ్వేతపత్రంలో కాళేశ్వరం ద్వారా 20 లక్షల ఎకరాలకు (కొత్త, స్థిరీకరణ) సాగునీరు అందించినట్లు ప్రకటించి, ఇప్పుడు మళ్లీ తప్పుడు లెక్కలు చెబుతున్నారు" అని విమర్శించారు.



## టర్కీ వర్సిటీతో ఒప్పందం

# నిలిపివేత..

- టర్కీ ఇనోను వర్సిటీతో జేఎన్‌యూ అవగాహన ఒప్పందం సస్పెండ్
- జాతీయ భద్రత, పాక్‌కు టర్కీ మద్దతు నేపథ్యంలో జేఎన్‌యూ నిర్ణయం
- ఫిబ్రవరి 3, 2025న మూడేళ్లకు కుదిరిన ఒప్పందం
- భారత్‌లో టర్కీ వ్యతిరేక సెంటిమెంట్ తీవ్రతరం

2

## ప్రాజెక్టుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు

**- త్వరలో గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తాం**



2

హైదరాబాద్,మే14,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని జలసౌధ ప్రాంగణంలో నిర్వహించిన 'కొలువుల పండుగ'..

- జలసౌధలో నీటిపారుదల శాఖ ఏఈ, జేటీవోలకు నియామక పత్రాలు
- ప్రాజెక్టుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దని ఇంజినీర్లకు సీఎం సూచన
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, వైఫల్యాలపై కేసీఆర్‌పై సీఎం విమర్శలు
- ఎస్ఎల్‌బీసీ సహా పలు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ



## లాభాలతో ముగిసిన భారత

# స్టాక్ మార్కెట్..

- బుధవారం సెషన్లో భారత స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగింపు
- మెటల్, రియల్టీ, టెక్నాలజీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు
- వరుసగా మూడో రోజు లాభపడ్డ దేశీయ రక్షణ రంగ షేర్లు
- తగ్గిన రిటైల్, అమెరికా ద్రవ్యోల్బణం మార్కెట్లకు సానుకూలం
- సెన్సెక్స్ 182, నిఫ్టీ 88 పాయింట్ల వృద్ధితో క్లోజ్

న్యూఢిల్లీ,మే14,(నిజం చెపుతాం) దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నాటి ట్రేడింగ్‌ను లాభాలతో ముగించాయి. మెటల్, స్థిరాస్తి, మరియు సాంకేతిక రంగాల షేర్లలో కనిపించిన కొనుగోళ్ల ఆసక్తి మార్కెట్లకు దన్నుగా నిలిచింది. ముఖ్యంగా, దేశీయ రక్షణ రంగ షేర్లు వరుసగా మూడో సెషన్‌లోనూ తమ లాభాల పరంపరను కొనసాగించడం గమనార్హం. ఈ రంగంలో పెట్టుబడిదారుల నుంచి స్థిరమైన కొనుగోళ్ల మద్దతు లభించింది.

## కర్రెగుట్టలో 31 మంది మావోయిస్టుల హతం

- వెల్లడించిన సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం
- సుమారు 21 రోజుల పాటు సాగిన కర్రెగుట్ట ఆపరేషన్
- కీలక ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మృతి

2



మే14,(నిజం చెపుతాం) తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలేలా చేశాయి. ఉసురు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట కేంద్రంగా చేపట్టిన ఆపరేషన్‌లో మొత్తం 31 మంది మావోయిస్టులు..మరణించినట్లు సీఆర్పీఎఫ్ డీజీ జీపీ సింగ్, ఛత్తీస్‌గఢ్ డీజీపీ అరుణ్‌దేవ్ గౌతం ప్రకటించారు.



2

## మహారాష్ట్రలో ఐదుగురిని చంపిన పులి

- మహారాష్ట్ర-తెలంగాణ సరిహద్దులో పులి దాడులతో తీవ్ర భయాందోళన
- తెలంగాణలోని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజల్లోనూ ఆందోళన
- తునికాకు సేకరణపై ప్రభావిత ప్రాంతాల్లో తాత్కాలిక నిషేధం

## ప్రొటీన్ ఫుడ్‌కు ప్రాధాన్యత పెరుగుతోంది

- విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్
- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- తాను ఉదయం పూట కేవలం ఆమ్లెట్ మాత్రమే తింటానని వెల్లడి
- ప్రొటీన్ ఫుడ్ కు ప్రాధాన్యత పెరుగుతోందని వివరణ



2

# నకిరేకల్ మండలంలో ఏకగ్రీవమైన టియుడబ్ల్యూజే ఎన్నికలు...

మే 14( నిజం చెపుతాం ) బుధవారం నల్గొండ జిల్లాలోని నకరేకల్ మండల పరిధిలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఎన్నికలు టి యు డబ్ల్యూ జే నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజు వీరస్వామి, కార్యవర్గ సభ్యులు చెరుకు సైదులు, బెల్లి శంకర్, రహీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల భాగంగా ఏకగ్రీవంగా మండల అధ్యక్షులు కొల్లు నరేష్, ప్రధాన కార్యదర్శి గట్టు లక్ష్మీకాంత్ ఉప ప్రధాన కార్యదర్శి పందాల వెంకట్ ఉపాధ్యక్షులు. అంబేద్కర్,వీరేందర్,రవీంద్ర చారి,శేష కోశాధికారి మరాటి నరసింహ కార్యవర్గ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ ఎన్నికలకు సహకరించిన నల్గొండ జిల్లా టి యు డబ్ల్యూ జె కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నకిరేకల్ మండల పరిధిలో ఉన్నటువంటి జర్నలిస్టుల సమస్యలు, అక్రిడేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు, జర్నలిస్ట్ పై



జరిగే దాడులపై ముక్తకంఠంతో ఎదుర్కొని సమస్యలు పరిష్కరిస్తానని అధ్యక్షులు కొల్లు నరేష్ తెలియజేశారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించాలి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులకే పెద్దపీట వేస్తున్నారు**
**- మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత**
**- బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్**

చౌటుప్పల్,మే14(నిజం చెపుతాం):భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలను ఇచ్చింది. ఆ ఇచ్చినటువంటి హామీలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన కింద చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులలో వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఒక్కొక్క వార్డుల్లో సుమారుగా 200 దరఖాస్తులు ప్రజలు ప్రజా పాలనలో దరఖాస్తులు పెట్టుకున్నారు. ఇప్పుడు ప్రజలు పెట్టిన దరఖాస్తులను స్వీకరించకుండా కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన వాళ్ళను లబ్ధిదారులుగా ప్రకటించినట్లుగా తెలుస్తుంది. నిజమైన లబ్ధిదారులని ఎంపిక చేసి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించవలసిందిగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో



వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇళ్ల స్థలాలు కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ కేటాయించవద్దని,నిజమైన లబ్ధిదారులను గుర్తించే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకుని మలేష్ యాదవ్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట కృష్ణ,ముత్యాల భూపాల్ రెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్,వనం ధనంజయ,కడారి ఐలయ్య యాదవ్,అమృతం దశరథ,ఉడుగు శ్రీశైలం గౌడ్, కంచర్ల వెంకట్ రెడ్డి,వరగంటి భాను ప్రకాష్,వంగాల రమాకాంత్,వనం హరికృష్ణ,పస్తం వెంకటేశం,అప్పం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# జీనియస్ విద్యార్థులకు సన్మానం...

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 14(నిజం చెపుతాం) సీబీఎస్ఈ బోర్డు ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో స్థానిక జీనియస్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి తమ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా బుధవారం 10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి,చైర్మన్ పడాల శ్రీనివాస్,డైరెక్టర్ తోట శ్రీధర్ విద్యార్థులకు శాలువాతో సన్మానించి జ్ఞాపికలు బహుకరించి అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ...గత 12 సంవత్సరాల నుండి వరస విజయాలతో ముందుకు సాగుతూ..జిల్లా స్థాయిలో ఉత్తమ విద్యా సంస్థగా నిలిచింది అనడానికి మా విద్యార్థుల ఫలితాలే నిదర్శనం అన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మా సంస్థలో అన్ని వసతులను సమకూరుస్తూ...నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్




బి.స్వర్ణలత,పీఈటీ కె.శ్రీకాంత్,కె.కృష్ణ కుమార్,ఉపాధ్యాయులు సి హెచ్.విజయ,లావణ్య,కీర్తి,రాజేశ్వరి,సౌజన్య తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ మేఘన ట్రస్ట్ ద్వారా ఒక నిరుపేద అమ్మాయికి లాప్ టాప్ బహుకరణ

నకిరేకల్ మే 14( నిజం చెపుతాం ) నేడు పద్మ నగర్ కాలనీ మూసి రోడ్డు వాస్తవ్యులు శ్రీ పెండెం గణేష్, ఉమాదేవి గార్ల కూతురు చిరంజీవి పెండెం కీర్తన ప్రస్తుతం డిగ్రీ %దీ.వఎష్ట్ర జూజ% సెకండియర్ చదువుతున్న సందర్భంగా తనకి ఒక లాప్ టాప్ అవసరం ఏర్పడినది. కరోనా నుండి పద్మశాలి వృత్తి చాలా అగమ్య గోచరంగా ఉండి అమ్మాయి తల్లిదండ్రులు చదువు కొరకు కావలసిన పుస్తకాలు టైం కు అందించలేని పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికిని ఉన్నదాంట్లో చదివిస్తూ అమ్మాయి యొక్క తెలివితేటలను గమనించి బీటెక్ సిఎస్సి లో హైదరాబాదులో జాయిన్ చేయడం జరిగింది. అందుకు మా కృష్ణ మేఘన ట్రస్ట్ ద్వారా అమ్మాయి ఉన్నత చదువులకు మరియు ఆర్థిక స్వేచ్ఛ కోసం మున్ముందు పెద్ద ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి, తన వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధికి దేశ సౌభాగ్యానికి కృషి చేయగలదని నమ్మకంతో మా ట్రస్ట్ ద్వారా లాప్ టాప్ ని అమ్మాయికి ఇవ్వడం




ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. విద్య వలన వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధి తోడ్పడుతుందని నమ్మే... మీ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు.

# డీడీ నెక్ట్స్ లెవల్' పాట వివాదం...

తమిళ నటుడు సంతానం ప్రధాన పాత్రలో నటించిన హారర్–కామెడీ చిత్రం 'డీడీ నెక్ట్స్ లెవెల్' విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో ఓ వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాలోని 'కిస్సా 47' అనే ర్యాప్ పాటలో ప్రఖ్యాత భక్తిగీతం 'శ్రీనివాసా... గోవిందా'ను ఉపయోగించడంపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యుడు, బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన నటుడు సంతానంతో పాటుచిత్రనిర్మాణసంస్థనిహారికఎంటర్‌టైన్‌మెంట్‌కు లీగల్ నోటీసు పంపారు.'డీడీ నెక్ట్స్ లెవెల్' చిత్రం మే 16న థియేటర్లలో విడుదల కానుంది. అయితే, విడుదలకు కేవలం రెండు రోజుల ముందు, చిత్రంలోని 'కిస్సా 47' అనే ర్యాప్ పాటలో 'శ్రీనివాసా. గోవిందా' కీర్తనను ఉపయోగించడం హిందూ మనోభావాలను దెబ్బతీసేలా ఉందని భానుప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. "ర్యాప్ పాటలో 'శ్రీనివాసా... గోవిందా'ను ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. క్రైస్తవ లేదా ఇస్లాం మతాలకు సంబంధించిన ప్రార్థనలను ఇలా ర్యాప్ పాటల్లో ఉపయోగిస్తారా? ఎప్పుడూ హిందూ మనోభావాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటారు?" అని ఆయన ప్రశ్నించారు. చిత్ర నిర్మాతలు, నటుడు సంతానం తక్షణమే క్షమాపణ చెప్పాలని, సినిమా నుంచి మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాల నుంచి ఆ వివాదాస్పద గీతాన్ని తొలగించాలని డిమాండ్ చేసినట్లు భానుప్రకాశ్ రెడ్డి తెలిపారు.

# గుర్తుతెలియని కారు ఢీకొని తీవ్ర గాయాలు

చౌటుప్పల్,మే14(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల పరిధిలో రాంగ్ రూట్లో వెళ్తూ,ఎదురుగా వస్తున్న బైకును గుర్తుతెలియని కారు ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన సంఘటన చోటు చేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పొడుగు సత్యనారాయణ(56) అను వ్యక్తి వృత్తి రీత్యా వంట మాస్టర్ గా పనిచేస్తున్నాడు.తేదీ 12 నాడు గ్లామర్ బైక్ టిఎస్ 30 సి9287 పై వెల్లంకి గ్రామంలో వంట చేయడానికి వెళ్లి తిరిగి వస్తుండగా రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో మండల పరిధిలోని అస్సోనిగూడెం,జై కేసారం గ్రామ పరిధిలో వియుఎన్ ఫార్మ కంపెనీ వద్దకు వచ్చేసరికి రాంగ్ రూట్లో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని కారు ఢీ కొట్టింది. దీంతో అతని తల నుదిటి భాగంలో,కుడి చేయి చూపుడు వేలు,మడమ వద్ద లోపల తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనపై అతని కుమారుడు పొడుగు శివప్రసాద్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేదలందరికీ వర్తింపచేయాలి

**- ఆర్.జనార్ధన్,జిల్లా కార్యదర్శి.**
**-సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**

ఆలేరు మే 14 (నిజం చెపుతాం)ఉపాధి హామీ పథకాన్ని పేదలందరికీ వర్తింపచేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్)ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలను ప్రత్యక్షంగా కలిసి వారు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాను రాను ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన నిబంధనలను ఉల్లంఘిస్తూ,ఉపాధి చట్టాన్ని బలహీనపర్చడానికి బీ జే పీ ప్రభుత్వం బడ్జెట్ లో నిధులను తగ్గిస్తువస్తున్నదని ఆరోపించారు. 2025-26 సంవత్సరానికి గాను 84,429,39 కోట్లను మాత్రమే కేటాయించిందని కేవలం సరాసరి 40 నుంచి 50 రోజులే పనులు కల్పిస్తూ చేతులు దులుపుకుంటుందని అన్నారు. ఉపాధి హామీ పనులల్లో భారీగా అవినీతి జరుగుతుందని అహ్లూ వాలియ కమిటీ జరుగుతున్న అవినీతిని బయటపెట్టిందని అయినా అవినీతి,అవకతవకలను అరికట్టలేక పోయిందని అన్నారు. అవినీతి,అవకతవకలను అరికట్టకుండా నిర్లక్ష్యం చేస్తూ,బడ్జెట్ లో నిధులను కోతలు కోస్తూ,ఎండ వేడికి ఎలాంటి నీడ నిచ్చే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా వడదెబ్బతో నిరసించి పడిపోయినటువంటి కూలీలకు ప్రాథమిక చికిత్స



చేయకుండా చల్లదనానికి మజ్జిగ,ఓ ఆర్ ఎస్,గ్లూకోజ్ ప్యాకెట్లు తదితర సదుపాయాలను పని స్థలాలలో ఏర్పాట్లు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకు 600/- కూలీ కొలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని,సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని జనార్ధన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతో పాటు,ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్ష పతి,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,నాయకులు యెలగంధుల సిద్దులు, మారుజోడు కుమార్,కల్లెపు శంకర్,కుకుంట్ల భిక్ష పతి,వడ్డేపల్లి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకే రాజీవ్ యువ వికాసంపథకం

**-సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ**

సంస్థాన్ నారాయణపురం,మే14,(నిజం చెపు తాం):తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకేనని సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం యువతకు ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా,అన్ని విధాలుగా అభివృద్ధి పరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని దీనికి సంబంధించి నిబంధనలు సిబిల్ స్కోర్,బ్యాంక్ ట్రాక్ రికార్డు,లాంటివి పరిగణలోకి తీసుకోవడం లేదని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ విషయమై స్పష్టం చేశారని తెలియజేశారు. ఈ



పథకంపై ప్రతిపక్షాలు అవగాహన లేనటువంటి వాళ్ళు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని వాటన్నింటినీ కూడా నమ్మవద్దని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో గృహిణి ఆత్మహత్య

చౌటుప్పల్,మే14(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గోశిక భాస్కర్ సతీమణి గోశిక నవ్య(34) ఈనెల 13 మంగళవారం రోజున కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపం చెంది పాయిజన్ త్రాగి చనిపోయింది. ఈ



విషయం పై ఆమె సోదరుడు పాలాది రాఘవేంద్ర తేదీ 14 నాడు చౌటుప్పల్ పోలీస్ వారిని సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంభిస్తున్నామని సిఐ జి.మన్మథ కుమార్ తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

ఆలేరు మే 14 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 1992 – 93 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు,పట్టణానికి చెందిన తోటి పూర్వ విద్యార్థి మొరిగాడి శ్రీశైలం తల్లి మొరిగాడి సత్తమ్మ ఇటీవల మరణించగా బుధవారం నాడు వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణ సహాయంగా 50 కేజీలు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు యేలుగల కుమారస్వామి,పాషికంటికృష్ణ,బాలక్ష్మి,నుస్రత్,మాధవి,అరుణ,శాంత ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఘనత తనదేనని చెప్పుకోవడానికి రేవంత్ రెడ్డి తంటాలు పడుతున్నారు: హరీశ్ రావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లకు ప్రస్తుత ప్రభుత్వం నియామక పత్రాలు అందిస్తూ, ఆ ఘనతను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగాలు పొందుతున్న యువతలో ఉత్సాహం నింపాల్సింది పోయి, హెచ్చరికలు జారీ చేస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయం, దాని ద్వారా అందిన సాగునీటి లభ్యతపై సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారని దుయ్యబట్టారు. "ఒకసారి లక్షా 50 వేల కోట్లు, మరోసారి లక్ష కోట్లు ఖర్చు అంటారు. ఒకసారి ఒక్క గుంటకు నీళ్లు ఇవ్వలేదంటారు, ఇంకోసారి 50 వేల ఎకరాలకే



నీళ్లిచ్చామంటారు. అసెంబ్లీ సాక్షిగా మీరే విడుదల చేసిన శ్వేతపత్రంలో కాళేశ్వరం ద్వారా 20 లక్షల ఎకరాలకు (కొత్త, స్థిరీకరణ) సాగునీరు అందించినట్లు ప్రకటించి, ఇప్పుడు మళ్లీ తప్పుడు లెక్కలు చెబుతున్నారు" అని విమర్శించారు.

# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 150 మొబైల్ ఫోన్లు రికవరీ




**- బాధితులకు అందజేసిన అధికారులను సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 14 కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 150 మంది భాధితులకు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు.గడిచిన ఐదు నెలల కాలంలో మొత్తం 743 మొబైల్ ఫోన్లను కనిపెట్టి భాదితులకు అందజేయడం జరిగిందని తెలియజేసారు.పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చుని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ సిహెచ్.శ్రీనివాస్,ఐటి సెల్ ఇంచార్జి సీఐ రాము,ఎస్సై సురేష్, ఐటి సెల్ సభ్యులు నవీన్,నరేష్,మహేష్,నరేన్ మరియు తదితరులు పాల్గొన్నారు.బైల్ ఫోన్లు రికవరీ

# ఏఐవైఎఫ్ జాతియ మహాసభల కరప్రతం విడుదల చేస్తున్న.

**-ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీను.**

నేరేడుచర్ల, మే 13 నిజం చెపుతాంన్యూస్: నేటి సమాజంలో యువత పాత్ర చాలా కీలకమని, దేశం తలరాత మార్చే సత్తా కేవలం యువతకే ఉందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు.ఈనెల 15 నుంచి 18 వరకు తిరుపతిలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభల కరపత్రాలను మంగళవారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సామాజ చైతన్యమే లక్ష్యంగా అడుగులు వేయాలన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం కోసం కుల, మతాలకు అతీతంగా అందరూ ఏకతాటి పైకి వచ్చిన విధంగానే భవిష్యత్తులో కూడా అందరూ




కలిసి మెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అధ్యక్షుడు భరత్, శ్రీనివాస్, వివేక్, రాము పాల్గొన్నారు.

# మే 20న కార్మిక సంఘాల సమ్మెకు సంపూర్ణ మద్దతు

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు వెల్లడి**

మే 14 పాలకవీడు.. నిజం చెపుతాం మే 20న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తన సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు వెల్లడించారు. బుధవారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి యాజమాన్యాలకు అనుకూలంగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలను కార్మికులను బానిసత్వంలోకి తీసుకెళ్లే పద్ధతులు రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని ప్రస్తుతం కార్మిక చట్టాలను మార్చే



ప్రయత్నం చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను పెంచి పోషిస్తుందని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు ఈనెల 20వ తేదీన సార్వత్రిక సమ్మెచేయాలని ఈ సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా తన సంపూర్ణ మద్దతు ప్రకటించినది తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం కూడా ఈనెల 20వ జరిపే సమ్మెకు సమాయత్తం కావాలని ఆయన కోరారు

# సిపిఐ గరిడేపల్లి మండల మహాసభను జయప్రదం చేయండి

**-మహాసభ కరపత్రాల ఆవిష్కరణ**

గరిడేపల్లి మే 14 (నిజం చెపుతాం)ఈనెల 17వ తారీఖున శనివారం రోజున గరిడేపల్లి మండలం గానుబండ గ్రామంలో జరిగే సిపిఐ 15 మహాసభలో ప్రతినిధులంతా సకాలంలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులను కోరారు. బుధవారం రోజు గరిడేపల్లి మండలంలోని గానుగబండ గ్రామంలో మహాసభల కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పేద ప్రజల హక్కుల కోసం, భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేస్తున్నదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిందని ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా ప్రజల సేవ కోసం పనిచేసే పార్టీ ఒక సిపిఐ మాత్రమేనని ఆ పార్టీ మహాసభల విజయవంతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరి వెంకట రెడ్డి, ఈదా సైదులు, అంబటి వెంకటరెడ్డి, అంబటి గోవిందరెడ్డి, పాలెల్లి సైదులు, పోకల ఆంజనేయులు, షేక్ హిమాంబి, పోకల నరసింహారావు, పంగ సైదులు, నిమ్మల వెంకటేశం, తాళ్ల తిరపయ్య, షైక్ ఖాసీం సాహెబ్, షైక్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# దేవుని గుడిలో దొంగలు పడ్డారు





**-వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చోరీ**

**- నామాల దేవునికే నామాలు పెట్టిన ఘరానా గజదొంగ**

గరిడేపల్లి మే 14 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దొంగలు పడ్డారు. మంగళవారం రాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు గోడ దూకి దేవాలయంలోకి ప్రవేశించి గర్భాలయానికి ఉన్న గ్రిల్స్ ను తమతో తెచ్చుకున్న ఆయుధాలతో ధ్వంసం చేసి వెంకటేశ్వర స్వామికి అలంకరించి ఉన్న సుమారు 15 తులాల వెండి కిరీటాన్ని అదేవిధంగా కనుకల హుండీని ధ్వంసం చేసి దానిలో ఉన్న కానుకల నగదును చోరీ చేయడం జరిగింది. నిత్య దూప దీప నైవేద్యాలలో భాగంగా బుధవారం రోజు వేకువజామున ఆలయానికి వచ్చిన ప్రధాన అర్చకులు నరసింహ ఆచార్యులు గర్భాలయం గ్రిల్స్ ను ధ్వంసం చేసి ఉండటాన్ని చూసి విస్తుపోయారు. వెంటనే ఆలయంలో చోరీ జరిగినట్లు గుర్తించి వెంటనే గ్రామస్తులకు అదే విధంగా పోలీస్ వారికి తెలియపరచడం జరిగింది. ఈ ఆలయం ఊరికి సుమారు కిలోమీటర్ దూరంలో ఉ ఒడడం వలన ఇక్కడ ఏమి జరిగిన సంగతి కూడా గ్రామస్తులకు తెలియకుండా జరిగిపోయింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ ఐ చలికంటి నరేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం లో అడ్మిషన్లు ప్రారంభమైనవి

ఏటూరు నాగారం నిజం న్యూస్ మే 14: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారంలో ప్రథమ సంవత్సరం కోసం అడ్మిషన్లు ప్రారంభం అయినయని, ఇంటర్ పూర్తయిన విద్యార్థులు అందరూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం కు విచ్చేసి రిజిస్ట్రేషన్ లను ఉచితంగా చేయించుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ %ణతీ.దీ%. రేణుక ఒక ప్రకటనలో కోరారు. ఏటూర్ నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థానిక ఆదివాసి పిల్లలకు ఒక వరం లాంటిదని, మా కళాశాల ప్రత్యేకతలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అధునాతనమైన, సాంకేతికమైన విశాలమైన సైన్సు ల్యాబులు, 250 కి పైగా కంప్యూటర్లతో కూడిన విశాలమైన కంప్యూటర్ ల్యాబ్,ఉపాధి కోర్సులతో కూడిన %ఖుఖజ, గాూఖ% ల్యాబులు, హ్యాండ్ బాల్, బాస్కెట్ బాల్, వాలీబాల్ కోర్టులతో కూడిన క్రీడా స్థలం, మహిళలకు, పురుషులకు ప్రత్యేకమైన మూత్రశాలలు, వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణ, మినరల్ వాటర్ ప్లాంట్, విశాలామైన గ్రంథాలయం, విద్యార్థులకు జ్ఞానాన్ని పెంపొందించే వివిధ కార్యక్రమాలు మరియు వైఫై సౌకర్యం తో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం వంటి మరెన్నో సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా




ఎంచుకొని మీ బంగారు భవితకు పునాదులు వేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందము విద్యార్థులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో %చీూ% ప్రోగ్రాం ఆఫీసర్ %జు%. వెంకటయ్య, %గాూజ% కోఆర్డినేటర్ %ణతీ ్రా%. జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, రమేష్, మున్ని, అభిలాష్, భాస్కర్, శేఖర్, సుమలత, భావన తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ పెట్టాలి.

**-జిల్లా కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 14, (నిజం చెప్తా%శీ% న్యూస్).శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యసన సామర్థ్యం పెంపందించుకోవాలి. గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలించిన, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,గుణాత్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ఫలితాలు, ప్రతిభ చాటుకునేలా విద్యార్థులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు బుధవారం అనంతరం మోడల్ స్కూల్లో 274 మంది ఉపాధ్యాయులతో జరుగుతున్న ఉపాధ్యాయ నైపుణ్యత శిక్షణ తరగతులను. కలెక్టర్ పరిశీలించి, పలువురు ఉపాధ్యాయులను పాఠశాలలో జరుగుతున్న బోధన అంశాలపై సవివరంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మెరుగైన విద్య అందించవచ్చు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై పాధ్యాయులుమరింతశ్ధవహించాలన్నారు.కొత్తగూడ మండలంలోని ఓ పాఠశాల ఉపాధ్యాయిని విద్యార్థులు స్కూల్స్‌కుసరిగాహాజరుకాకపోవడంతోగణితం,ఆంగ్లబాషానైపుణ్యతసాధించలేకపోతున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ, ఆంగ్ల భాష,గణితం సబ్జక్ట్ పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్



పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు.తెలుగు లాంటి లాంగ్వేజ్ పరీక్షల్లో విద్యార్థులు వెనుక పడకుండా చూసుకోవాలి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలకు అనుసరించిన పద్ధతులు 7,8,9 తరగతులలో అనుసరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జేడి సత్యనారాయణ,జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏ సి జి శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్

వేలేరు మే 14(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు గ్రామానికి చెందిన లక్కిరెడ్డి రాణి-మాధవ రెడ్డి పుత్రుడు ప్రణయ్ రెడ్డి-దీక్షిత వివాహ వేడుకలు ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించారు. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు రెడ్డి సంఘం అధ్యక్షులు పిన్నింటి తిరుపతి రెడ్డి కూరపాటి శ్రీకాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కృష్ణ మేఘన ట్రస్ట్ ద్వారా ఒక నిరుపేద అమ్మాయికి లాప్ టాప్ బహుకరణ




నకిరేకల్ మే 14( నిజం చెపుతాం )నేడు పద్మ నగర్ కాలనీ మూసి రోడ్డు వాస్తవ్యులు శ్రీ పెండెం గణేష్, ఉమాదేవి గార్ల కూతురు చిరంజీవి పెండెం కీర్తన ప్రస్తుతం డిగ్రీ %దీ.వష్ట్ర జూజ% సెకండియర్ చదువుతున్న సందర్భంగా తనకి ఒక లాప్ టాప్ అవసరం ఏర్పడినది.కరోనా నుండి పద్మశాలి వృత్తి చాలా అగమ్య గోచరంగా ఉండి అమ్మాయి తల్లిదండ్రులు చదువు కొరకు కావలసిన పుస్తకాలు టైం కు అందించలేని పరిస్థితి ఏర్పడింది. అయినప్పటికిని ఉన్నదాంట్లో చదివిస్తూ అమ్మాయి యొక్క తెలివితేటలను గమనించి బీటెక్ సిఎస్సి లో హైదరాబాదులో జాయిన్ చేయడం జరిగింది.అందుకు మా కృష్ణ మేఘన ట్రస్ట్ ద్వారా అమ్మాయి ఉన్నత చదువులకు మరియు ఆర్థిక స్వేచ్ఛ కోసం మున్ముందు పెద్ద ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి, తన వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధికి దేశ సౌభాగ్యానికి కృషి చేయగలదని నమ్మకంతో మా ట్రస్ట్ ద్వారా లాప్ టాప్ ని అమ్మాయికి ఇవ్వడం ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది.విద్య వలన వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధి తోడ్పడుతుందని నమ్మే... మీ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

ఆలేరు మే 14 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 1992 - 93 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు,పట్టణానికి చెందిన తోటి పూర్వ విద్యార్థి మొరిగాడి శ్రీశైలం తల్లి మొరిగాడి సత్తమ్మ ఇటీవల మరణించగా బుధవారం నాడు వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తక్షణ సహాయంగా 50 కేజీలు బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు యేలుగలకుమారస్వామి,పాశికంటికృష్ణ,బాలలక్ష్మి,నుస్రత్,మాధవి,అరుణ,శాంత,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## మే 19న సుందరయ్య విగ్రహావిష్కరణ



**-సిపిఎం**

వలిగొండ మే 14 (నిజం చెపుతాం)ఈనెల 19వ తేదీన భువనగిరిలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జరుగు సుందరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా జరుగు అమరవీరుల కుటుంబాల ఆత్మీయ సభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు కోరారు.బుధవారం మండల పరిధిలోని గోకారం, వలిగొండ గ్రామాల్లో అమరజీవి చెర్క జగన్నాథం, అమరజీవి వేముల మహేందర్ కుటుంబ సభ్యులకు ఆహ్వానాలు అందించిన సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మొదటి పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయం భువనగిరిలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా సిపిఎం ఉద్యమాల్లో పాల్గొని అసువులు బాసిన త్యాగధనుల స్మరించుకునేందుకు వారి ఆశయాలకు పునరంకితమై వారి స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ప్రజాసంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు ఉద్యమంలో డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో పనిచేస్తూ అమరులైన కుటుంబ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,పార్టీ నాయకులు పబ్బు నారాయణ, వేముల లక్ష్మయ్య, పబ్బు నరసింహ, పబ్బు యాదగిరి, దేశపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

**-డిండి మండలం టీ.గౌరారం, తవక్లపూర్, డిండి, గొనబోయినపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**






డిండి మే 14, నిజంచెపుతాం : డిండి మండలములో నేడు టీ.గౌరారం, తవక్లపూర్, డిండి, గొనబోయినపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు.లారీల కొరత లేకుండా చూడాలి ఆయన డిమాండ్ చేశారు.అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి రైతుల ధాన్యం కొనగోలుపై లేదు అని ఆయన అన్నారు.గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు. తెలంగాణా మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 3 కేజిల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు.జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రద్ధ తీసుకొని ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు.పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు.మంత్రులు గాలిమోటర్ల ప్రయాణాలు తప్ప ఏం లేదు అని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ గారు 10,000 ఇస్తున్నాడు.కాంగ్రెస్ వాళ్లు 15,000 ఇస్తాం. అది కూడా పంట సీజన్ ప్రారంభం కంటే ముందే ఇస్తామన్నారు కానీ ఇప్పుడేమో ఓడ దాటాక బోడ మల్లన్న అన్న విధంగా వ్యవహరిస్తున్నారు అని ఆయన తెలిపారు. పంట పెట్టుబడి సాయం రైతులకు అందించడంలో జాప్యం.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి తక్షణమే కాంటా వేయడంలో జాప్యం.కొన్న ధాన్యాన్ని తరలించడంలో జాప్యం.ధాన్యం అమ్మిన తర్వాత రైతుల ఖాతాల్లో డబ్బులు వేయడంలో జాప్యం,గన్నీ బ్యాగులను సమకూర్చడంలో వైఫల్యం,ధాన్యాన్ని లారీలకు ఎక్కించే హమాలీలను సమకూర్చడంలో వైఫల్యం, కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో వైఫల్యం.గొప్పగా చెప్పిన బోనస్ అందజేయడంలో ఘోర వైఫల్యం చెందింది అని ఆయన అన్నారు.తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు పిఎసిఎస్ ఛైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీపీ సలహాదారుడు మాధవరం జనార్దన్ రావు, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ శిమర్ల మల్లయ్య, గొడుగు వెంకటయ్య, రాఘవా చారి,పెద్దులు, డిండి పట్టణ బి ఆర్ యస్ అధ్యక్షుడు గిరమోని శ్రీను, మొహమ్మద్ జాహంగీర్, పీర్ మహమ్మద్, బాసీద్, ఐలేష్ చారి, రమావత్ వెంట్రామ్, రవీందర్ రావు,తండు చంద్రయ్య,బొడ్డుపల్లి జయంత్, కృష్ణయ్య, తిరుపతయ్య తాండు శ్రీను,వెంగల్ రావు, గద్దర్ శ్రీను, గుర్రం సురేష్,రషీద్, నార్య నాయక్,తదితరులు ఉన్నారు.

# మునుగోడు టౌన్ నుండి వయా దుబ్బకాలువ లక్ష్మీదేవి గూడెం రోడ్డును పూర్తి చేయాలని: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**-రేపటినుండి మండల కేంద్రాలలో ఉన్న కరెంటు సమస్యలను గుర్తించాలి**

**- మునుగోడు క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో సమావేశంలో గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**





మునుగోడు మే 14 (నిజం న్యూస్): మునుగోడునియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో నెలకొని ఉన్న కరెంటు సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వాలని స్థానిక ముఖ్య నాయకులను ఆదేశించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిన్న విద్యుత్ శాఖ సీఎం డి ముషారఫ్ గారి తో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి సమావేశమైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని వున్న కరెంటు సమస్యలు తీర్చాలని కోరారు.. తక్షణమే మండల కేంద్రాలలో ఉన్న కరెంటు ఇబ్బందులను వెంటనే గుర్తించి నివేదిక ఇవ్వాలని వెను వెంటనే వాటిని పరిష్కరించేలార్యలుతసుకుంటామన్నారు... వివిధ శుభకార్యాలకు హాజరవ్వడానికి మునుగోడు వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మునుగోడును సర్వతో ముఖాభివృద్ధి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను స్థానిక నాయకులతో చర్చించారు... ఈ సందర్భంగా మునుగోడు టౌన్ నుండి దుబ్బకాలువకు వెళ్లే రోడ్డు పూర్తికాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పంచాయతీరాజ్ డిఇ, ఈఈ లతో మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు గట్టుప్పల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేసే అథారిటీ ఇంకా రాలేదని గట్టుపల్ కు చెందిన నాయకులు గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో... వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు... వెంటనే రాష్ట్ర డిజిపి జితేందర్ గారితో ఫోన్లో మాట్లాడి గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ ని పూర్తిస్థాయిలో ఎఫ్ఐఆర్ అథారిటీ కల్పించాలని, చండూరు రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ ఇంకా పోలీసు డివిజన్ కాలేదని( డి.ఎస్.పి ) వెంటనే పోలీస్ డివిజన్ ఏర్పాటుచేసి డీఎస్పీ పోస్టును మంజూరు చేయాలని కోరారు... వెంటనే నివేదిక తెప్పించుకొని పరిశీలించి పూర్తి చేస్తామని డి జి పి ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కి హామీ ఇచ్చారు...

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-సిఐటియు**







వలిగొండ మే 14 (నిజం చెపుతాం)బిజెపి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత కార్మిక చట్టాలు రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావడం జరిగిందని వాటి రద్దుకై ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం వలిగొండ పాత ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద సమ్మె వాల్ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు బ్రిటిష్ ప్రభుత్వ అధికారుల ఉన్న కాలంలో తన ప్రాణాలను త్యాగం చేసి కార్మిక చట్టాలను తీసుకురావడం జరిగింది. కార్మికుల సంఘం పెట్టుకునే చట్టం, కనీస వేతనాలు చట్టం, పీఎఫ్ ఈఎస్ఐ చట్టం, రోజుకు పని గంటల చట్టం అనేక చట్టాలు బ్రిటిష్ కాలంలో తీసుకు రావడం జరిగింది. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను 29 చట్టాలను రద్దు చేస్తూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగింది. కోడ్ ల వల్ల కార్మికులు వందమంది ఉంటేనే సంఘం పెట్టుకునే చట్టంను తీసుకురావడం జరిగింది. దీనివల్ల చిన్న తరహా పరిశ్రమలో పనిచేసే కార్మికులు మన దేశంలో లక్షలాది మంది ఉన్నారు. వారు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోయిందని రోజుకు 8గంటల పని విధానం బదులు 12 గంటల విదానం రాబోతున్నది కావున ఈ లేబర్ కోడ్ ల రద్దుకై ఈనెల 20న జరిగే సమ్మెలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కొండే నరసింహ యాదయ్య, శంకర్, నరసింహ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సదస్సుల్లో స్వీకరించిన భూ సమస్యలు పరిష్కరించాలి...

**- ఈనెల 16న కుంటాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పర్యటన**

**- జిల్లా కలెక్టర్ కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా :- ప్రతినిధి-భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి గ్రామ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్ని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని భూభారతి రెవెన్యూ సదస్సులకు పైలట్ మండలంగా ప్రభుత్వం ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ నెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుంటాల మండలంలో జరగనున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొననున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులు, ఆన్‌లైన్ ప్రక్రియ, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలపై కలెక్టర్ అధికారులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, ఎజాజ్ అహ్మద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం...



నిర్మల్ జిల్లా :- ప్రతినిధి- జిల్లాలోని ప్రభుత్వ మైనారిటీ వసతి గృహ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో మైనారిటీ విద్యాసంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ వసతి గృహాల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 6, 7, 8వ తరగతుల్లో పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మైనారిటీ వసతి గృహాల్లో అవసరమైన వసతులు, నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం లభించనున్నాయని, విద్యా సంవత్సరానికి అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి.

**-మరియన్న,జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ. మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,**

మే 14, (నిజం చెప్తా%శీ% న్యూస్). బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ప్రత్యామ్నాయ పంటల సాగుగడప గడపకు ఆయిల్ పామ్ సాగుపెరిగిన పామాయిల్ గెలల ధరలు ఒక టన్ను పామాయిల్ గెలల ధర రూ. 21,000/-ఒక ఎకరానికి పామాయిల్ గెలల దిగుబడి పది టన్నులు ఒక ఎకరానికి లక్షకు పైగా ఆదాయం నెలనెలా స్థిరమైన ఆదాయం - ఆయిల్ పామ్ తోనే సాధ్యం ఆయిల్ పామ్ కర పత్రాన్ని విడుదల చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో,ఆయిల్ పామ్ విస్తరణ పెంచాలి .తేదీ.13.05.2025 మంగళవారం నాడు చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో గార్లు జిల్లా వ్యవసాయ, ఉద్యాన పట్టు పరిశ్రమ అధికార్లతో కలిసి ఆయిల్ పామ్ సాగు విస్తరణ పెంచాలని సాగు కు సంబందించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా లో 8,000 ఎకరాలలో సాగు జరుగుతుందని, ఆయిల్ పామ్ గెలల దిగుబడులు రైతులు పొందుతూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల, జినుగు మరియన్న, జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమ అధికారి, కృషి విజ్ఞాన కేంద్రం



హెడ్ డా. మాలతి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ పి. మురళి, శ్రీనివాస్, జిల్లా తెలంగాణ విత్తన అభివృద్ధి ఉద్యాన అధికారి ఎ. జె. శాంతి ప్రియదర్శిని, వ్యవసాయ అధికారి జావేద్ తదితరులు పాల్గొన్నారు, ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి.

# టియూడబ్ల్యూజే నుండి టి.ఎస్.జే.యూ లోకి చేరికలు.

**- జిల్లా సహాయ కార్యదర్శిగా వెంకన్న నియామకం.**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 14: టియూడబ్ల్యూజే (హెచ్-143) నుండి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యూ.జే.ఐ)లోకి చేరికల పరంపర కొనసాగుతుంది. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యూ.జే.ఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శిగా క్యాతం వెంకటేశ్వర్లు నియమించినట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు. ఈ మేరకు కాకతీయ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ సమక్షంలో వారికి సభ్యత్వంను, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతంగా నియమితులైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర,జిల్లా



నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ ఆదేశాల మేరకు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి రాజు, సంయుక్త కార్యదర్శి కడపాక రవి, ఆర్గనైజ్ సెక్రెటరీ బొల్లపల్లి జగన్, మీడియా ఇంచార్జి కార్యూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.





**-అకాల వర్షాలకు తడిసిన ప్రతి గింజను ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుంది.మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) మే14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునగరం మండలం గోగుపల్లి గ్రామంలో లో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణనీటి సరఫరా శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూతడిసిన ధాన్యాన్నీ కూడా ప్రభుత్వంమే కొనుగోలు చేస్తుంది.ఆరుగాలం కష్టం చేసి రైతులు పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసిన ముద్ద కావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు.ఈ నేపథ్యంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది.పంట నష్ట పరిహారం ఎంతైనా ప్రభుత్వంమే చెల్లిస్తుంది....నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందిజిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఇంకా ఎక్కడెక్కడ వరి ధాన్యం ఉన్న యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

**-ఉపాధ్యాయులు నిత్యం విద్యార్థులనే అని మరిచిపోవద్దు**

**-జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యములో ఉపాధ్యాక్షులకు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాలను పరిశీలించిన**

**-రాష్ట్ర పంచాయితీ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**

గోవిందరావుపేట ప్రతినిధి మీ 14 (నిజంచెపుతాం)గోవిందరావుపేట మండలం: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాద్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు బుధవారం గోవిందరావుపేట మండలం చల్వాయి మోడల్ స్కూల్లో అదేవిధంగా జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులకు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి దానసరి సీతక్క మాట్లాడుతూ సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాద్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాద్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయుడు



నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాద్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకలింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ జిల్లా విద్యా శాఖ అధికారి ఫణిని తో మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసిన మంత్రి సీతక్క





ఏటూరునాగారం(ములుగు) మే14 నిజం చెపుతాం ములుగు జిల్లా బ్యూరో:జిల్లా కలెక్టర్ఆదేశానుసారము, జిల్లా సంక్షేమ అధికారి, మహిళలు, పిల్లలు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ - ములుగు ఆధ్వర్యంలో ములుగు జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లాలోని అర్హులైన శారీరక దివ్యాంగులకు వివిధ సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమమునునిర్వహించడం జరిగినది.ముందుగా ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు దివ్యా%శీ%గులకు అందించిన వివిధ సహాయ ఉపకరణాల గురించి మంత్రి కివివరించారు. అనంతరం ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్గ్రామీణాభివృద్ధి శాఖ మరియు స్త్రీ,శిశు సంక్షేమ శాఖ దనసరి అనసూయ (సీతక్క) జిల్లాలోని అర్హులైన శారీరక దివ్యాంగులకు వారి చేతుల మీదుగా వివిధ సహాయ ఉపకరణాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గోవిందరావుపేట మండలమునకు చెందిన దివ్యాంగుడు శనిగరపు నాగరాజు, వెంకటాపూర్ మండలం కు చెందిన సభావత్ లక్ష్మణ్ కు, బండారుపల్లి గ్రామముకు చెందిన గుండెపు శ్రీనివాస్ కు, ములుగు మండలమునకు చెందిన బొచ్చు శ్రీనివాస్ ,అల్లా సురేష్ మరియు పెద్ద బోయిన శ్రీనివాసులకు 9 లక్షల 60 వేల విలువగల 6 రెట్రోఫిట్టేడ్ వాహనములు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగత్వం అంటే కేవలం ఒక భాగానికి పరిమితం అని,వాదాన్ని మనస్సు దాకా రానివ్వవద్దని అన్నారు. శారీరకంగా ఉన్న దివ్యాంగతను మనస్సులోకి రానిచ్చి ఆత్మ న్యూనతతో, భవిష్యత్ గురించి ఎలాంటి ప్రణాళికలు లేకుండా దివ్యాంగులు నిరాశా ధోరణిలో ఉండరాదని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సహాయ ఉపకరణాలను వినియోగించుకొని తాము వెళ్ళే మార్గం లోనే కాదు, తమ జీవితలక్ష్యాలనుసాధించటంలో కూడా ముందుకు దూసుకు వెళ్లాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం కొరకు ప్రభుత్వము కట్టుబడి ఉందని అన్నారు. దివ్యాంగుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం సానుకూలతతో ఉన్నదని అన్నారు. దివ్యాంగులకు విద్యా పరమైన అంశాల్లో 4% రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాలలో 5 శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొన్న జరిగినటువంటి డిస్ట్రిబ్యూషన్ క్యాంపులలో దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్స్, స్టిక్స్, వినికిడి లోపం ఉన్నవారికి వినికిడి మిషన్లు ఇవ్వడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని రెట్రో ఫిట్టెడ్ వాహనములు తెప్పించి పంపిణీ చేయగలమని తెలిపినారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల కొరకు అవసరమైన క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు ప్రభుత్వం నుండి రావలసిన వాహనములు మరియు పథకాలను అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమము నందు ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ . బానోత్ రవిచందర్ స్థానిక మండల పరిషత్ అధికార. రామకృష్ణ, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుంది.





మహబూబాబాద్ మే 14 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్ )(100 )కాటమయ్య రక్షణ కవచాలు కిట్స్ పంపిణీ చేసిన :మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తూ ఉంటుందని వారి సంక్షేమం కోసం అధిక నిధులు పథకాలను మంజూరు చేస్తుందని అన్నారు, ఎమ్మెల్యే మురళి నాయక్, బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమం కోసం పూర్తిస్థాయి సబ్సిడీతో అందించే కాటమయ్య రక్షణ కవచం కిట్స్ మహబూబాబాద్ పట్టణంలోనీ మహబూబాబాద్ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబిసి, అగ్రవర్ణాల పేదలు , ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమం పై దృష్టి సాధించి వారికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ నిత్యం వారి తోడుగా ఉంటుందని అన్నారుగీతా కార్మికులు వృత్తిలో భాగంగా తాటి చెట్లల నుండి ప్రమాదవశాత్తు పడి చనిపోవడం, అంగవైకల్యం జరగడం తరచూ జరుగుతుందని, అలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో ఈ కాటమయ్య కిట్లను (100) పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కిట్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, గీతా కార్మికులు సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యల తో వ్యక్తి మృతి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మే 14 నిజం న్యూస్ ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మరిపెడ పురపాలక సంఘం పరిధిలో బుధవారం చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నీరుకుర్తి రెవెన్యూ పార్కులజల్ తండా కు చెందిన నేతవత్ బద్రు 45 జీవన ఉపాధి కోసం పురపాలక సంఘంలో జీవనం కొనసాగిస్తున్నాడు



అనారోగ్యంతో పాటు ఆర్థిక సమస్యల అధికం కావడంతో ప్రతిరోజు మనోవేదనకు గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన 108 లో మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించే క్రమంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

# రామప్ప ఆలయానికి చేరుకున్న ప్రపంచ సుందరిమణులు





**-అపూర్వ ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం**

ఏటూరునాగారం(ములుగు) మే14 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా రామప్ప ఆలయానికి ప్రపంచ సుందరిమణులుచేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరి మహిళలకు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.లి

# కుడా చైర్మన్ పదవి కోసం జనసేన బీసీ నేతలు ప్రయత్నాలు




కాకినాడజిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు )మే 14:- జనసేనలో పదవులు పంపకాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ గా తోట సుధీర్ నియామకం జరిగింది. కుడా చైర్మన్ గా తుమ్మల రామస్వామి పనిచేస్తున్నారు. అయితే అనూహ్యంగా ఇటీవల ఆయనను ఉమ్మడి తూర్పుగోదావరి డిసిసిబి చైర్మన్ గానియమించారు. ప్రస్తుతం ఆయన కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కూడా ఉన్నారు. దాంతో కుడా చైర్మన్ పదవి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే దానికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఇద్దరు కూడా కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలు.. మండపేట నియోజకవర్గానికి చెందిన లీలా కృష్ణకు కార్పొరేషన్ చైర్మన్ గా ఆవకాశం ఇచ్చారు.. ఆయన కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేత.. మరోవైపు కూడా చైర్మన్ పదవి తుమ్మల బాబు రాజీనామాతో ఖాళీ అవుతుంది బీసీ నేతలు ఎలా అయినా తమకు ఆ పదవి ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తున్నారు.. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో జనసేనకు ముగ్గురు కాపు ఎమ్మెల్యేలు ఇద్దరు ఎస్సి ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎంపీ కూడా కాపు సామాజిక వర్గానికి చెందిన నేత... జిల్లా నుంచి బీసీ నేతలు ప్రాతినిధ్యం ప్రభుత్వంలో లేకపోవడంతో తమకు ఆ పదవి కట్టబెట్టాలని కోరుతున్నారు అలా అయితే ఆ సామాజిక వర్గాలలో పార్టీకి పట్టు పెరుగుతుందని అంటున్నారు దానికి అనుగుణంగా పార్టీ అధిష్టానం పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ఆ పదవి జనసేన ఖాతాలోకి వెళుతుంది కాబట్టి ఎలాగో కాపు సామాజిక వర్గానికి సరైన గుర్తింపు లభించింది కాబట్టి తమకు కూడా ప్రయారిటీ ఇవ్వాలని కోరుతున్నారు.. మరి పార్టీ పెద్దలు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనులు,





## సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఉప్పల్‌కు రూ.4 కోట్ల నిధులు,
## -సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్, కాలనీ వాసులు,
## -పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో మే 14 ( నిజం చెపుతాం ) అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నా సమయంలో ఉప్పల్ వాసుల కష్టాలు తీరలేదు. నియోజకవర్గానికి నిధులు తేలేదు.. అభివృద్ధి పనులను చేపట్టలేదు. నాడు మల్కాజ్‌గిరి ఎంపీగా, నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరేమేశ్వర్ రెడ్డి గారి సారధ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నారు. ఉప్పల్ డివిజన్‌లోనూ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పెండింగ్ పనులకు సైతం చకచకా అనుమతులు రావడంతో పాటు వేగంగా పనులు జరుగుతున్నాయి. ఉప్పల్ అభివృద్ధి కోసం రూ.10కోట్ల ప్రత్యేక ఫండ్ ఇవ్వగా ఆ తర్వాత జంక్షన్ల అభివృద్ధికి నిధులు కేటాయించారు. ఉప్పల్ లో రూ.27 కోట్లతో నల్లచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. ఉప్పల్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యకు చెక్ పెట్టేందుకు రూ. 4కోట్ల నిధులు మంజూరు చేశారు. ఉప్పల్ డివిజన్ లో చాలా రోజులుగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇబ్బందిపడుతున్న ఆనంద్ నగర్ కాలనీ, పద్మావతి కాలనీ, సెవన్ హిల్స్ కాలనీ, వెంకటేశ్వరకాలనీ వాసుల ఇబ్బందులకు రూ.4 కోట్ల నిధులతో చేపట్టే పనులతో శాశ్వత పరిష్కారం లభించనుంది. మంగళవారం ఈ పనులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తమ కాలనీలో ఎంతో కాలంగా ఎవరికీ పట్టని సమస్యగా ఉన్న డ్రైనేజీ ఇబ్బందిని తీరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి కాలనీల వాసులు ధన్యవాదాలు చెప్తూ, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డిని కలిశారు. సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు సత్యనారాయణ, ఏ ఎం హెచ్ ఓ రంజిత్ ,మోదుగు మోహన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి (పద్మావతి కాలనీ అధ్యక్షులు ) బకారం లక్ష్మణ్ సెవెన్ హిల్స్ కాలనీ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా ,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నరసింహ చారి ,అంజి రెడ్డి,బాను ప్రకాష్, తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ ఎల్లయ్య సత్తయ్య ,తుమ్మల దేవేందర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్ సాంబశివుడు బోడిగా మల్లేష్ గౌడ్,మురళి అంజయ్య ,విజయేందర్ రెడ్డి ,కొండల్ రెడ్డి,రామకృష్ణ గౌడ్,నర్సింహ రెడ్డి,రాములు నారాయణ పాల్గొన్నారు.

# అనిత మరియు సాయినందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నుండి భారీ చేరికలు.

## -బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తెస్తాం మారబోయిన రవి యాదవ్.



శేరిలింగంపల్లి, మే 14 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లోని బీఆర్ఎస్ కార్యాలయంలో సాయి నందన్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా మరబోయిన రవి యాదవ్ కు శాలువాతో సత్కరించడం జరిగింది. మరబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ముందుగా మన దేశం కోసం పోరాడి ప్రాణాలు విడిచిన మురళి నాయక్ ఆత్మ శాంతి కోసం ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది. అనంతరం రవి యాదవ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇంకా భారీ స్థాయిలో చేరికలు ఉంటాయని ఇంకా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల పైన నిరంతరం కృషి చేస్తామని ఎల్లప్పుడూ మీకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఉంటాదని చెప్పుకొచ్చారు. మీకు ఎటువంటి సమస్య ఉన్న ప్రతి నియోజకవర్గంలో ప్రతి ఏరియాలో మన టిఆర్ఎస్ నాయకులు ఉంటారు మీకు అందుబాటులో వారికి మీ సమస్యలు వెల్లడిస్తే తక్షణమే నాయకులు మీ చెంతకు చేరి సమస్యలు అక్కడే పరిష్కరిస్తారు. రవి యాదవ్ ఉత్సాహం చూసి ప్రజల్లో చైతన్యం రావడంతో ఒక్క ఒక్క మహిళ కాంగ్రెస్ ప్రభుత్వం ని దుర్భాషతో తిట్టడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు చేసింది ఏమీ లేదు నమ్మించి గొంతు కోశారు ప్రజలని ఆరు గ్యారెంటీలు అన్నారు కానీ చేసింది ఒక్కటి బస్సు సౌకర్యము ఇది కూడా విఫ్లమయింది. షాది ముబారక్, కాలేజీ విద్యార్థులకు స్కూటీ, లాప్టాప్స్, గ్యాస్, పెన్షన్ 4000, ఇంట్లో ఉండే మహిళలకు 2500, కళ్యాణ్ లక్ష్మి కింద తులం బంగారం, రుణమాఫీ, చెప్పుకుంట పోతే 420 జూట మాటలతో గెలిచాడు. గెలిచాక ఏం చేయాలో అర్థం కాలేక కెసిఆర్ కట్టించిన డబల్ బెడ్ రూములు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పేరు తెచ్చుకుంది. ఇక బిజెపి విషయానికి వస్తే మతానికి తప్ప డెవలప్మెంట్ కి పెద్ద పీట వేసే స్థితిలేదు ఎప్పుడు చూడు హిందువులు గురించి మాట్లాడటం తప్ప మన దేశం కోసింది చేసింది ఏమీ లేదు కాబట్టి ప్రజలారా మీరు గుడ్డిగా ఏ నాయకుడిని నమ్ముకుని ఓటు వేయకండి. ఇప్పుడున్న లింగంపల్లి కార్పొరేటర్ కూడా బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచే కాంగ్రెస్ లోకి వెళ్ళాడు మల్లి ఓట్ల సమయం వస్తే మీ దగ్గరికి వచ్చి మల్ల మాయమాటలు చెబుతాడు కాబట్టి ఈసారి వాళ్లని మనం ఎలా బుద్ధి చెప్పాలో అల మన ఓటు కెసిఆర్ బాపుకు వేసి వాళ్లకి బుద్ధి చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్,పవన్, రవి కుమార్, స్వామినాథన్, సాయి నందన్ ముదిరాజ్, అనిత,నాగమణి, పద్మ, సునంద, రేణుక, గంగాధర్, తరబాయ్, కళ్యాణి, యశోద, కృష్ణ భాయ్, శంకర్, రమేష్, భాగ్యశ్రీ, దయాకర్, మంజుల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ దశలో ఉన్న పిల్లర్ గుంతలో పడి మృత్యువాత పడిన ఇద్దరు మైనర్ పిల్లలు,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో మే 14 ( నిజం చెపుతాం )ఉప్పల్ భగయత్ లో నిర్మాణం లో ఉన్న కుల సంఘ భవన పిల్లర్ గుంతలో పడి ఇద్దరు మైనర్ బాలురు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది, ఉప్పల్ పోలీసుల వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన సుజాత వెంకటేష్ దంపతులు కురుమ నగర్ లో బతుకుదెరువు కోసం కిరాయిగా ఉంటున్నారు వీరికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు మణికంఠ (15 )అర్జున్ (8) మంగళవారం తన ఇద్దరు కొడుకులు కనిపించడం లేదని ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, ఆ ఇద్దరు పిల్లలే బుధవారం ఉదయము నిర్మాణంలో ఉన్న భవనం పిల్లర్ గుంతలో శవాలై కనిపించారు, బుధవారం ఉదయం స్థానికులు గుంతలో తేలుతున్న మృతదేహాలను చూసి పోలీసులకు సమాచారం అందించగా స్పందించిన సీఐ ఎలక్షన్ రెడ్డి ఎస్సైలు వీరితో పాటు హైడ్రా, డి ఆర్ యఫ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని నిర్మాణ దశలో ఉన్న పిల్లర్ గుంతలో పడి న ఇద్దరి మృతదేహాలు లభ్యమవడంతో పోస్టుమార్టం నిమ్మితము గాంధీ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు చిన్నారులు ఈతకు వచ్చి మరణించారా మరి ఏదైనా సంఘటన జరిగిందా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు,

# ఇర్విన్ లో ఎస్సీ స్మశాన వాటికను కాపాడాలని తాహసిల్దార్ కు వినతి



మాడ్గుల మే 14 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 816,825 లలో 3 ఎకరా 25 గుంటల స్మశాన వాటిక భూమిని మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన బట్టు నర్సిరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని గ్రామానికి చెందిన బద్దిరాజు, ఒగ్గు మల్లేష్ బావుండ్లపల్లి సాలయ్య బావుండ్లపల్లి అశోక్ తాహసిల్దార్ వినయ్ సాగర్ కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంపై తాహసిల్దార్ చొరవ చూపి ఆ భూమిపై సమగ్ర విచారణ జరిపి స్మశాన వాటికగా రెవిన్యూ రికార్డులలో నమోదు చేయాలని వారు కోరారు.

# అనాధ పిల్లల మధ్యలో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న ఖేడ్ ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి






సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 14(నిజం చెపుతాంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బాలసాధనంలో ఈరోజు అనాధ పిల్లల మధ్యలో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం పిల్లలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే గారి జన్మదిన సందర్భంగా బాలసాధనంలో అనాధ పిల్లల కోసం ఎల్ఇడి టీవీని వారి సొంత ఖర్చులతో వారి విద్యకు మరియు పిల్లల ఆనందం కోసం ఎల్ఇడి టీవీని మరియు పిల్లల కొరకు నాప్కిన్స్ డొనేట్ చేసిన ఎమ్మెల్యే గారు అనంతరం పిల్లలందరూ కలిసి ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే వారికి ఎల్ఈడి టీవీ అందించినందుకు ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారుకార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి,పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్ పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,సత్యం సెట్, మాణిక్ ప్రభుసేట్, తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ ఏ ఎస్ ఓ (సివిల్ సప్లై ఆఫీసర్) సంధ్యా ను మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ అధ్యక్షులు మర్నేని ఫణీంద్ర,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 14 ( నిజం చెబుతాం ) బుధవారము ఉప్పల్ ( ఏ ఎస్ ఓ)సివిల్ సప్లై ఆఫీసర్ సంధ్య ను బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర మర్యాదపూర్వకంగా కలిసి ఉప్పల్ సర్కిల్ లో ఎన్ని తెల్ల రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయని ఎన్ని జారీ చేశారని ఉప్పల్ డివిజన్ పరిధిలో రేషన్ షాపుల వివరాలు లబ్ధిదారునికి సన్న బియ్యం మొదలగు వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది, అలానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ చిత్రపటం రాష్ట్రపతి ద్రౌపది మూర్ము చిత్రపటం ను పెట్టాలని అన్నారు ఈ సందర్భంగా ఏ ఎస్ ఓ సంధ్య మాట్లాడుతూ మొత్తం ఉప్పల్ సర్కిల్ పరిధిలో 20585 దరఖాస్తులు వచ్చాయని వాటిలోంచి 426 జారీ చేశామని మరో 1600 ఈనెల నాలుగో వారం వరకు జారీ చేస్తామని చెప్పడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తీగ విఠల్ రావు ముదిరాజ్ ,దువ్వాళ రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ,అడెపు రమేష్ స్వామి గౌడ్,రాజు చారి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు పిల్లి నాగరాజు జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 14( నిజం చెబుతాం ) ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు జన్మదిన సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ను, టిఆర్ఎస్ పార్టీ తన్నీరు హరీష్ రావును, బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ని కలిసి వారందరి ఆశీర్వాదాలు తీసుకున్నారు, అనంతరం ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి తన ధ్యేయమని, పార్టీ కోసం 24 గంటల శ్రమిస్తానని కార్యకర్తల అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులకు కార్యకర్తలకు మిత్రులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఒకప్పుడు ఈ దేశం వెళ్లాలంటే హడల్.

ఆఫ్రికాలోని అతిపెద్ద దేశమైన అల్జీరియా, తన విస్తారమైన సహారా ఎడారి అందాలను ప్రపంచానికి పరిచయం చేస్తూ పర్యాటక రంగంలో దూసుకుపోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దశాబ్దాల స్వీయ-ఆధారిత విధానం తర్వాత, ఇప్పుడు పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు వస్తోంది. దేశంలోని 83% భూభాగం సహారా ఎడారితో నిండి ఉండటం గమనార్హం. ఒకప్పుడు అల్జీరియా వెళ్లాలంటే ఈ ఎడారి కారణంగా పర్యాటకులు వామ్మో అనే వాళ్లు. ఈ ఎడారిలో అడుగుపెడితే దారి తెన్నూ లేకుండా ప్రయాణిస్తూ మృత్యువుకు చేరువ అయ్యేవాళ్లు. అయితే, ఇప్పుడు అల్జీరియా ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పర్యాటకుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

# నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 14(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఆర్టీసీ బస్సు స్టాప్ లో ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గానికి నూతనంగా 30 బస్సులు మంజూరు అయిన సందర్భంగా ఈరోజు బస్సులను రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయను కొట్టి ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖే నియోజకవర్గానికి గత పది సంవత్సరాల నుండి ఒక్క బస్సు కూడా మంజూరు కాలేదు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఒకటిన్నర సంవత్సర కాలంలో నూతనంగా 30 బస్సులను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని అడగగానే వారు వెంటనే స్పందించి విడతల వారీగా ఇప్పటివరకు మన నియోజకవర్గానికి 30 బస్సులను వారు మంజూరు చేయడం జరిగింది ఇంకా కూడా నారాయణఖేడ్ నియోజకవర్గానికి బస్సులు అవసరమని మంత్రి గారికి అడగగా వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది మరియు ఆర్టీసీలో సిబ్బందుల కొరత ఉ ఒడడంతో నూతనంగా పదిమంది డ్రైవర్లను నియమించడం జరిగింది అలాగే ఇంకా ఎక్కువ మంది డ్రైవర్లను కొరత ఉ ఒదని మంత్రి గారిని అడగగా వారు తప్పకుండా డ్రైవర్లను నియమిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది ప్రయాణికులు కూడా ఆర్టీసీ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు అవసరమైన



అన్ని రూట్లలో ప్రయాణికు అవసరాల అనుగుణంగా బస్సులు నడిపే చర్యలు తీసుకుంటామని వారు అన్నారు తదనంతరం ఎమ్మెల్యే బస్ స్టాప్ నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు నూతన బస్సులో ప్రయాణించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మున్సిపల్ కౌన్సిలర్లు, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు,దిగంబర్ రెడ్డి, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,విఠల్ రావు పాటిల్ మాజీ సర్పంచ్,అంజి రెడ్డి పిఏసిఎస్ వైస్ చైర్మన్, సంగమేశ్వర సెట్, ఆర్టీసీ డిపో మానేజర్, ఆర్టీసీ సిబ్బందులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భైంసా పట్టణంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 14(నిజం చెపుతాం బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. షి టీమ్ సిబ్బంది తో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. భైంసా లో షి టీమ్ సిబ్బంది ద్వారా కౌన్సిలింగ్ తో కుటుంబాలు నిలబడుతున్నాయని మేము నిర్మల్ రాక రావటానికి కష్టం గా ఉండటాన్ని ఎస్పీ అర్థం చేసుకుని భైంసా లో కౌన్సిలింగ్ ఇవ్వటం గురించి పిర్యాదు దారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయో మరియు పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్ తో చర్చించటం




జరిగింది. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు గోపినాథ్, నైలు, షి టీమ్ ఇంచార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్ , షి టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు

# ఎన్టీఆర్ మినీ స్టేడియంలో విద్యార్థులకు అరటిపళ్ల పంపిణీ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 14 %ళి%నిజం చెపుతాం%రి%జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బుధవారం ఉదయం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్న విద్యార్థులకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అరటిపళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, వ్యాయమ ఉ పాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్య రీత్యా పండ్ల పంపిణీ కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు.



# శ్రీ శాన్వి ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 14(నిజం చెపుతాం)నారాయణఖేడ్ పట్టణంలో బుధవారం రోజున డాక్టర్.విజయ్ కుమార్ నూతనంగా నిర్మించిన శ్రీ శాన్వి ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి శు భాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్,రామ్ సింగ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచ్ పండరి,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,రాజు, మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్,నాయకులు నారాయణ, చింటూ నరేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.



# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి కేంద్ర ప్రభుత్వం ..

ఇచ్చోడ మే 14(నిజం చెబుతాం) ఇచ్చోడ మండలంలోని కార్మికుల రైతుల ప్రజా వ్యతిరేక నినాదాలు ఉపసరించుకోవాలని ఈ నెల మే 25 నాడు దదేశవ్యాప్త గా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం ఐ ఎన్ టి యు సి ఏఐటీయూసీ హెచ్ఎంఎస్ సిఐటియు టి యు సి ఐ ఐఎఫ్టియు టిఆర్ఎస్ టు యు టి ఎన్ టి యు సి ఏఐయుటియుసి ఏఐటీయూసీ తెలంగాణ స్టేట్ కౌన్సిలింగ్.ఈరోజు ఇచ్చోడ మండలంలో సివిల్ సప్లై కార్మికులు ప్లీజ్ ఆఫ్టర్స్ సమ్మె పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి. కల్లేపల్లిగంగయ్య గారు ముఖ్యఅతిథిగా రావడం జరిగింది అదేవిధంగా కార్మిక సంఘాలకు పిలుపుని మేరకు ఏ ఆధ్వర్యంలో పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది కల్లేపల్లి గంగయ్య గారు ఇచ్చోడ మండల కార్యదర్శి పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది కల్లేపల్లి గంగయ్య మండల కార్యదర్శి ఈరోజు మాట్లాడడం జరిగింది కార్మికులు కర్షకులు అందరూ పెద్ద ఎత్తున కల్లేపల్లి గంగయ్య కార్మికులకు జరిగింది




కార్మికులు అమాలి కార్మికులు ప్రసాద్ అన్ని లక్ష్మణ్ మచ్చ నరసయ్య ముదుగు వినోద్ రాజు నాగన్న. నాయకులు మసీదు గంగారం తదితరులు పాల్గొనడం జరిగింది

## సిర్గాపూర్ శివాజీ చౌక్ లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 14(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం సిర్గాపూర్ మండలం కేంద్రంలో బుధవారం నాడు డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రియతమ నాయకులు శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి జన్మదిన సందర్భంగా శివాజీ చౌక్ లో కేక్ కటింగ్ చేసి పిసిఆర్ గారికి శాలువా పూలమాలతో సన్మానించి స%శీ%బరాలు నిర్వహించిన నాయకులు కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి. ఎంపీటీసీ పిరప్ప. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ సెట్ గ్రామం ఉపసర్పంచ్. వార్డ్ సభ్యులు .కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కై మా భూమి రథయాత్ర...

### - బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్

: అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కై లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర చేపట్టినట్లుగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. బుధవారం ఇచ్చోడ మండలంలోని మొక్రా బి గ్రామానికి చేరుకున్న లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర చేరుకున్న సందర్భంగా మాట్లాడారు. 10 శాతం లేని రెడ్డి రావులు తెలంగాణాలో అధికారాన్ని శాసిస్తున్నారని ఆరోపించారు. అందుకే బీసీ ఎస్సి ఎస్టీలకు అధికారం సాధించేందుకు మా భూమి రథయాత్ర చేపట్టినట్లుగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుస్కుని కలెక్టర్, ముఖ్యమంత్రి తో పరిష్కరింప జేసేందుకు 12వేల గ్రామల్లో వినతి పత్రాలు స్వీకరించడమే కాకుండా స్వయంగా ప్రజల భాదలు తెలుసుకుంటున్నట్లుగా తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా బీసీ ఎస్సి ఎస్టిలు దయనీయ పరిస్థితుల్లో బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. భూమిలేదు ఇండ్లు లేవు విద్య వైద్యం ఉపాధి అసలే లేదని అన్నారు. బీసీ ఎస్సి ఎస్టిలకు అధికారంతో పాటు సమస్త హక్కులు సాధించేందుకు ఈ ప్రజాయాత్ర మా భూమి రథయాత్ర చేపట్టినట్లుగా తెలిపారు. క

# వాహనాల తనిఖీలు చేపట్టిన ఎస్సై శివకుమార్


కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) మే 14నిజాంసాగర్ మండలంలో బొగ్గుడిసే ఎక్స్ రోడ్ లో వాహనాలు తనిఖీలు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టినారు వాహనదారులకు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాల్సింది అని చెప్పారు మరియు పోలీస్ సిబ్బందితో బుధవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ సరైన పత్రాలు లేని వాహనాలు నంబర్ ప్లేట్ లేని వాహనాలు నంబర్ ప్లేట్ తప్పుగా ఉన్న వాహనాలకు తనిఖీలు చేసి యజమానులకు చలాని వేశారు ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ వాహనాల ఎంట అన్ని పత్రాలు ఉ ఒంచుకోవాలని ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని ద్విచక్ర వాహనదారులకు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని కోరారు మరియు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో కలిసి



వాహనాలు తనిఖీలు చేసినారు

# ఐటీడీఏ పీవో సుడిగాలి పర్యటన

జన్నారం, మే 14, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలంలోని ఆదివాసీ,గిరిజన గ్రామాలలో సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్తా ఆదేశించారు. బుధవారం జన్నారంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్టీ కార్పొరేషన్ కు వచ్చిన దరఖాస్తుల వివరాలను



అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ కార్పొరేషన్ రుణాల కోసం ఆన్లైన్లో 579,మ్యానువల్ గా 470 దరఖాస్తులు వచ్చాయని ఆమెకు అధికారులు తెలిపారు. అలాగే గ్రామాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ ఉమర్ షరీఫ్,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సైకిల్ మీద హజ్ యాత్రకు వెళ్తున్న హఫీజ్ తాలిబ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే14(నిజం చెపుతాం) సైకిల్ మీద హజ్ యాత్ర కు వెళ్తున్న హఫీజ్ తాలిబ్ నిర్మల్ చేరుకున్నందుకు నిర్మల్ యువకులు కలిసి ముస్లిం ఏక్తా సంఘం ఆధ్వర్యంలో పూలతో ఘన సన్మానం చేశారు. సొసైటీ అధ్యక్షులు షేక్ ముజాహిద్ మాట్లాడుతూ.. ఇండియాలో హిందూ సోదరులకు ముస్లిం సోదరులకు క్రైస్తవ సోదరులకు అందరి గురించి ప్రార్థన చేయాలని అల్లాతో వారి ఆరోగ్యా ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు.హఫీజ్ తాలిబ్ గారు మాట్లాడుతూ.. నేను హైదరాబాద్ నుంచి వెళ్లడం జరిగింది .ఇక నేను మొత్తం 20 వేల కిలోమీటర్లు యాత్ర చేసి సైకిల్ మీద మక్కా మదీనాకు చేరుకోవడం జరుగుతుంది అని తెలిపారు .ఇంకా ఒక సంవత్సరం పడుతుందని. మీ సొసైటీ ఆధ్వర్యంలో నాకు సన్మానం చేయడం అదృష్టమని కృతజ్ఞతలు ఇలానే మీ సొసైటీ కి ముందుకు తీసుకువెళ్లాలని నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను అల్లాతో ప్రార్థిస్తాను అని తెలిపారు.తెలిపారు. మీరు కూడా అందరూ అల్లాతో ప్రార్థన



చేయాలని సోదరులకు మిత్రులతో కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్, ఉపాధ్యక్షులు సాజీద్,ప్రధాన కార్యదర్శి అల్మాస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఫాజిల్ హస్మి,అస్లం, ఇలియాస్ తదితర యువకులు పాల్గొన్నారు.

# సర్కారు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 14 (నిజం చెపుతాం)జిల్లాలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో సర్కారు భూములు ఆక్రమణకు గురవుతున్న విషయాలు గుర్తించామని, వాటిని రెవెన్యూ అధికారులు వెంటనే స్వాధీనం



చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులకు సర్కారు భూములపై ఎటువంటి ఆక్రమణను అయినా కఠినంగా అణచివేయాలని సూచించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటికే పలు మండలాల్లో రెవెన్యూ శాఖ సర్వేలు చేపట్టి, చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఇకపై అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.